ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 06.08.2025 సమయం 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. అత్యాధునిక కార్యాలయ సముదాయ భవనం కర్తవ్య భవన్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలో ప్రారంభోత్సవం చేశారు.
2. వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య పార్లమెంటు ఉభయ సభలు ఈరోజు వాయిదా పడ్డాయి.
3. ఉత్తరాఖండ్లోని ఉత్తర కాశీ జిల్లాలో ఆకస్మిక వరదల కారణంగా నష్టపోయిన ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన సహాయక రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి.
4. ప్రస్తుత రేపో రేటును 5.5% గా యధాతథంగా కొనసాగించాలని భారత రిజర్వు బ్యాంకు ద్రవ్య విధాన కమిటీ నిర్ణయించింది.

-----------------------

**PM- KARTAVYA BHAVAN:**

న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ లో నిర్మించిన అత్యాధునిక కార్యాలయ సముదాయ భవనం కర్తవ్య భవన్ మూడవ భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు ప్రారంభించారు. ఈ మధ్యాహ్నం ఆయన ఒక సభలో కూడా ప్రసంగిస్తారు. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా విస్తృతంగా పరివర్తన తీసుకురావడంలో మూడవ కర్తవ్య భవన్ నిర్మాణం కూడా ఒక భాగమని, ఉమ్మడి కేంద్ర సచివాలయ భవనాల సముదాయ నిర్మాణంలో ఇది మొదటిదని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నారు. రెండు బేస్మెంట్లు ఏడు అంతస్తులతో లక్షన్నర చదరపు మీటర్ల విస్తీర్ణంలో కర్తవ్య భవన్-3 ని అత్యాధునిక కార్యాలయ సముదాయంగా నిర్మిస్తున్నారు. హోం వ్యవహారాలు, విదేశీ వ్యవహారాలు, గ్రామీణ అభివృద్ధి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా, పెట్రోలియం ఖనిజవాయువుల మంత్రిత్వ శాఖలు, ప్రధాన మంత్రికి ముఖ్య శాస్త్రీయ

సలహాదారు కార్యాలయాలకు ఈ భవంతిలో ఏర్పాట్లు ఉంటాయి. విద్యుత్ ఆదా చేసే విధంగానూ, రీసైకిలింగ్ సౌకర్యాల వల్ల ఈ భవంతిలో 30 శాతం మేరకు విద్యుత్ ఆదా అవుతుందని, వార్షికంగా ఐదు లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని తెలుస్తోంది.

**NSD**

---------------------

**PAR ADJOURN**

వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య పార్లమెంటు ఉభయ సభలు ఈరోజు వాయిదా పడ్డాయి. ఈ ఉదయం 11 గంటలకు సమావేశమైన లోక్ సభలో 1945 హీరోషిమా, నాగసాకి అణుబాంబు మృతులకు స్పీకర్ ఓమ్ బిర్లా నివాళి అర్పించారు. 80 సంవత్సరాల క్రితం హిరోషిమా నాగసాకి పై బాంబు దాడి జరిగింది. సభ తరపున స్పీకర్ మాట్లాడుతూ భారీ వినాశక ఆయుధాల లేని ప్రపంచం కోసం సమిష్టిగా పనిచేయాలని, అందుకు భారత్ కట్టుబడి ఉందని చెప్పారు. సభ్యులు ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం స్పీకర్ ప్రశ్నోత్తరాల సమయం నిర్వహించడానికి ప్రయత్నించగా ప్రతిపక్ష సభ్యులు నినాదాలు కొనసాగించడంతో సభను 12 గంటల వరకు వాయిదా వేశారు.

రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. మాజీ సభ్యుడు సత్యపాల్ మాలిక్ కు నివాళి అర్పించిన అనంతరం ఉపాధ్యక్షుడు హరివంశ్ వివిధ అంశాలపై తనకు రాజకీయ పార్టీల నుంచి 35 వాయిదా తీర్మానం నోటీసులు అందాయని, అయితే వాటిని తిరస్కరించామని చెప్పారు. అనంతరం ప్రతిపక్ష సభ్యులు నినాదాలకు దిగడంతో జీరో అవర్ జరగనివ్వాలని హరివన్స్ పదేపదే విజ్ఞప్తి చేశారు. . అయినప్పటికీ గందరగోళం కొనసాగడంతో స్వభాధ్యక్షుడు సభను రెండు గంటలకు వాయిదా వేశారు.

**NSD**

---------------------

**UTTARAKHAND:**

ఉత్తరాఖండ్లోని ఉత్తర కాశీ జిల్లాలో ధారాలి గ్రామం వద్ద ఖీర్ గంగా నది ఉప్పొంగి ప్రవహించడంతో వచ్చిన ఆకస్మిక వరదల వల్ల ధ్వంసం అయిన ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన

సహాయ రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి సైన్యం జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలు జిల్లా పాలన యంత్రాంగం ఇతర సంస్థలు సహాయ చర్యలో పాల్గొంటున్నాయి. ఇంతవరకు నూట ముప్పై మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారు. 14 రాజ్ పుటానా రైఫిల్స్ దళానికి చెందిన 150 మంది సైనికులు సహాయ చర్యల్లో పాల్గొంటున్నారు అదనంగా మూడు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం బృందాలు కూడా గంగోత్రి లో సురక్షిత ప్రాంతాలకు 70 నుంచి 80 మంది ప్రజలను తరలించారు.

శునకాలతో అత్యాధునిక సురక్ష పరికరాలతోనూ అదనపు బృందాలను విపత్తు జరిగిన ప్రదేశానికి పంపుతున్నట్లు ఎస్డిఆర్ఎఫ్ కమాండర్ అర్పణ్ యదువంశీ తెలియజేశారు. అయితే అనేక చోట్ల భారీ వర్షాలు ఆకస్మిక వరదల వల్ల మార్గాలు మూసుకుని పోయి ప్రకృతి వైపరీత్యం జరిగిన చోటికి చేరడం ఇబ్బందిగా ఉందని ఆయన చెప్పారు.

**SOUNDBITE**

డెహ్రాడూన్ విపత్తు నిర్వహణ కేంద్రంలో నిన్న ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ పరిస్థితిని సమీక్షించారు. సహాయ సంస్థలన్నీ కూడా సమన్వయంతో పనిచేయాలని తక్షణం తగువిధంగా సహాయం అందించాలని ఆయన ఆదేశించారు. ఆ ప్రాంతంలో అన్ని విద్యాసంస్థలు అత్యవసర సేవలు కానీ అన్ని సంస్థలను మూసివేయాలని, కమ్యూనికేషన్, విద్యుత్ లైన్ల పునరుద్ధరణ పైన దృష్టి కేంద్రీకరించి ప్రభావితులైన వారికి వసతి ఆహారం మందులు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**SOUNDBITE**

**NSD**

--------------------

**RBI-REPO RATE**

భారత రిజర్వు బ్యాంకు వాణిజ్య బ్యాంకులకు ఇచ్చే నిధులపై విధించే వడ్డీ రేటు అయిన రేపో రేటును 5.5% గా యధాతధంగా కొనసాగించాలని భారత రిజర్వు బ్యాంకు ద్రవ్య విధాన కమిటీ నిర్ణయించింది. దీని వల్ల బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్యాన్ని నియంత్రించే standing deposit facility (SDF) rate 5.25 శాతంగా కొనసాగిస్తుంది. marginal standing

facility (MSF) rate, Bank Rate 5.75 శాతంగా కొనసాగుతాయి.

2026 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం వృద్ధి రేటు ఉంటుందని RBI అంచనా వేస్తోంది. ద్రవ్యోల్బణం 3.1% ఉంటుందని అంచనా వేస్తున్నారు. ద్రవ్య విధాన కమిటీ గత మూడు రోజులుగా సమావేశం జరిపింది.

**NSD**

---------------------

**PM-AGRICULTURE CONFERENCE:**

ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ వ్యవసాయ సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రేపు న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. వ్యవసాయ శాస్త్రంలో దిగ్గజం ఆహార భద్రత పితామహుడైన ప్రొఫెసర్ స్వామినాథన్ శతాబ్ది సందర్భంగా ఎమ్మెస్ స్వామినాథ రిసర్చ్ ఫౌండేషన్ ఈ అంతర్జాతీయ సదస్సును రేపటి నుంచి నిర్వహిస్తోంది. వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత వ్యవసాయ పరిశోధనా సమితి, జాతీయ వ్యవసాయ శాస్త్ర విజ్ఞాన అకాడమీ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత వ్యవసాయ పరిశోధన సమితి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం ఎల్ జాట్, డాక్టర్ స్వామినాథన్ పేరిట స్మారక నాణ్యాన్ని తపాలా బిళ్ళను ప్రధానమంత్రి విడుదల చేస్తారని చెప్పారు.

**NSD**

---------------------

**RAHUL COURT:**

లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఈరోజు జార్ఖండ్లోని చాయ్ బాసలో ఎంపీ ఎమ్మెల్యేల కేసుల ప్రత్యేక కోర్టుకు హాజరు కానున్నారు. 2018లో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలకు సంబంధించి పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీ కోర్టుకి హాజరవుతారు. అంతకుముందు కోర్టు ఈ కేసుకి సంబంధించి రాహుల్

గాంధీ పై బెయిల్ కు వీల్లేని వారంటు జారీ చేసింది. ఆ వారంటును ఝార్ఖండ్ హైకోర్టు ఈరోజు వరకు వాయిదా వేసింది.

**NSD**

---------------------

**UPSC ALERTS:**

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాల ప్రకటనలకు సంబంధించి విద్యా సంస్థలకు నేరుగా ఇమెయిల్ ద్వారా అలర్ట్ లభించే విధంగా యుపిఎస్సి ఒక కొత్త సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. కొత్త ఔట్రీచ్ విధానం కింద ఈమెయిల్ అలెర్ట్ సర్వీస్కు సబ్ స్క్రైబ్ చేయదలుచుకున్న విద్యా సంస్థలు యూపీఎస్సీకి ఈమెయిల్ పంపించవలసి ఉంటుంది.

**NSD**

---------------------

**INDIA NEWZEALAND:**

భారత న్యూజిలాండ్ రక్షణ వ్యూహాత్మక సంభాషణల మొదటి సంచిక నిన్న న్యూఢిల్లీలో జరిగింది భద్రత దృక్పథాలను అర్థం చేసుకుని రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని మెరుగుపరిచేందుకు ఈ చర్చలు జరిగాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

---------------------

**AMIT SHAH**

దేశంలో సహకార సంఘాలను చైతన్యవంతమైన విజయవంతమైన వాణిజ్య కేంద్రాలుగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. దేశంలో రెండు లక్షల బహుళార్ధ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలన్న బృహత్ లక్ష్యంలో భాగంగా ఇంతవరకు 35వేలకు పైగా కొత్త సహకార సంఘాలు ఏర్పాటు చేసినట్లు అమిత్ షా తెలియజేశారు.

**NSD**

---------------------

**IMD WEATHER**

రానున్న మూడు రోజుల్లో హిమాచల్ ప్రదేశ్ ఉత్తరాఖండ్ ఉత్తరప్రదేశ్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ తెలియజేసింది రానున్న ఐదు రోజుల్లో తమిళనాడు కేరళలో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురుస్తాయని అంటూ హెచ్చరిక జారీ చేసింది. Karnataka, కోస్తా Andhra Pradesh, Telangana, Rayalaseemaలో కూడా శుక్రవారం వరకు వర్షాలు కురుస్తాయి. దేశంలో తూర్పు పశ్చిమ ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంటుంది.

**NSD**

---------------------

**DAY UTTRAKHAND - GANGA RIVER**

Relief and rescue operations are continuing on a war footing following yesterday’s cloudburst over the Kheer Ganga River in the Dharali area of Uttarkashi district in Uttarakhand. The Indian Army, NDRF, SDRF, District Administration, and other agencies remain actively engaged in the operation during this difficult time. So far, over 130 people have been safely evacuated to secure locations.

Uttarakhand Chief Minister Pushkar Singh Dhami conducted an aerial survey of the affected areas today and reviewed the situation from the State Emergency Operations Centre in Dehradun. He stated that the ITBP, SDRF, NDRF, and local residents are working in coordination to carry out relief and rescue efforts.

Meanwhile, Prime Minister Narendra Modi spoke with Chief Minister Dhami over the phone to take stock of the situation and was briefed on the ongoing relief efforts. The PM assured full support from the central government. The Chief Minister thanked the Prime Minister for his assistance and reaffirmed that efforts are underway to ensure the safe evacuation of all affected individuals.

**PAR-ADJOURN**

The Lok Sabha has been adjourned till 12 noon, while the Rajya Sabha till 2:00 PM following opposition parties' uproar over various issues.

When the Lok Sabha met at 11:00 AM, Lok Sabha Speaker Om Birla paid homage to the victims of the 1945 Hiroshima and Nagasaki atomic bombings in Japan. He said, 80 years ago, on 6th and 9th August 1945, atom bombs were dropped on the cities Hiroshima and Nagasaki due to which a large number of people lost their lives, and many wounded. On behalf of the House, Mr Birla reiterated the commitment to a world free of weapons of mass destruction and resolved to work collectively to eliminate nuclear weapons and ensure global peace and harmony. The House also observed silence for a while as a mark of respect to the people who lost their lives. After that, the Speaker tried to run the Question Hour but the opposition members started sloganeering demanding discussion on the Special Intensive Revision issue. As the noisy scene continued, the Speaker adjourned the House till 12 noon.

Similar scenes were also witnessed in the Rajya Sabha. When the House assembled at 11 AM, it paid tributes to Satyapal Malik, a former member of the House, who passed away in New Delhi yesterday. Deputy Chairman Harivansh said that Mr Malik represented the State of Uttar Pradesh in the Rajya Sabha twice. He said, Satyapal Malik also served as the Governor of various states including Bihar, Goa and Jammu and Kashmir. Harivansh said that in the passing away of Satyapal Malik, the country has lost a veteran politician and able parliamentarian. Deputy Chairman Harivansh said that he had received 35 adjournment notices from different political parties relating to various issues but the notices were rejected citing ruling. Following this, the opposition members started protest raising their issues. Harivansh said that as it is zero Hour several members want to raise the matter of urgent public importance and creating disruption in the House is not appropriate. Amid pandemonium, the Chair adjourned the House till 2 PM.

**<><><>**

The Reserve Bank of India's Monetary Policy Committee today kept the repo rate unchanged at 5.5%, maintaining a neutral stance. Consequently, the standing deposit facility rate will be at 5.25 percent and the marginal standing facility basis points  rate and the Bank Rate at 5.75 per cent. This follows a 100 bps cut since February and comes ahead of the festive season.

The RBI retained its Financial Year 2026 GDP growth forecast at 6.5 percent despite US tariffs on Indian imports.

**<><><>**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall to continue over Uttarakhand during the next three days. Heavy rainfall conditions will prevail over Himachal Pradesh, Jammu-Kashmir, Haryana and West Uttar Pradesh today. The weather agency has also forecast extremely heavy rainfall over parts of Kerala today and issued a red alert.

<><><>